

శిక్షణ పొందిన సిబ్బందికి సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

అంకితభావంతో పనిచేయాలి

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 1 : గ్రామాల్లో మిషన్ భగీరథ మంచినీటిని సరఫరా చేసే సిబ్బంది అంకితభావంతో పని చేయాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ సిబ్బంది శిక్షణ ముగింపు, సర్టిఫికెట్ల ప్రదానం కార్యక్రమం ఎంపీడీవో వెంకయ్యగౌడ్ అధ్యక్షతన జరిగింది. దీనికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. సమయపాలన పాటిస్తూ ప్రజలకు నీటిని అందించాలన్నారు. కార్యక్రమంలో డీఈ, ఏఈ, జేఈ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న రాష్ట్ర కార్యదర్శి రాజు

ఆమనగల్లు, అక్టోబర్ 1 : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాజు, రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం ఆమనగల్లు పట్టణంలో సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య ఆ ధ్వర్యంలో ఆలేటి నారాయణ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మా ట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులు తప్పనిసరిగా లేబర్ కార్డులు పొందాలని, సంక్షేమ పథకాలను ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా వారికి అందించాలని డి మాండ్ చేశారు. ఈ సందర్భంగా 300 మంది భవన నిర్మాణ కార్మికులు సీఐటీయూలో చేరగా.. వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అంతకుముందు కార్మిక సంఘం నాయకులుర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, సీఐటీయూ నాయకులు యాదయ్య, చంద్రబాబు, జహంగీర్, బ్రహ్మయ్య, లక్ష్మయ్య, ముస్తాఫా, శ్రీనివాసులు, చంద్రమౌళి పాల్గొన్నారు.

హామీల అమల్లో ప్రభుత్వం విఫలం

మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, అక్టోబర్ 1 : కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న దని.. ఎన్నికల హామీలను తుంగలో తొక్కిందని కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ మండిపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ శ్రేణుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అమలు కాని హామీ లిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. వాటిని నెరవేర్చేందుకు అపాసోపాలు పడుతున్నదని విమర్శించారు. రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిందని..ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా రైతు భరోసా ఊసేలేదన్నారు. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో పాడి రైతులు అప్పుల పాలు అవుతున్నారని మండిపడ్డారు. పది నెలలు దాటినా ఒక్క హామీనీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తున్నదన్నారు. దసరా పండుగ లోపు రైతు భరోసా, రైతు బీమా, పాల బిల్లులు చెల్లించకపోతే అన్నదాతలతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహా ధర్నా చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్ఎస్ కడ్తాల్ పట్టణాధ్యక్షుడు రామకృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్లు వీరయ్య, సేవ్యానాయక్, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నర్సింహ, వెంకటేశ్, పాండూనాయక్, ముత్యాలు, అంజి, భీమన్, మహేశ్, లక్ష్మణ్, శ్రీను, రాజు, శ్రీకాంత్, మల్లేశ్ పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రత పాటించాలి

చేవెళ్ల రూరల్ :11వవార్డులో స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

పెద్ద అంబర్‌పేట : స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్ కృష్ణారెడ్డి

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 1 : పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా – 2024 కార్యక్రమంలో భాగంగా మంగళవారం శంకర్‌పల్లి మున్సిపాలిటీలోని 11వ వార్డులో స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసి ప్రత్యక్షంగా ప్రజల అభిప్రాయాలు, వారి భావనలు, స్వచ్ఛతపై తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం మున్సిపల్ వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ ఆనంద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛతపై ప్రతిజ్ఞ

పెద్దఅంబర్‌పేట : 7వ వార్డు పరిధిలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్ కృష్ణారెడ్డి స్థానికులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది, పలు కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్జీటీలకు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలో ఓటు హక్కు కలిపించాలి

చేవెళ్లటౌన్, అక్టోబర్ 1: ఎస్జీటీలకు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలో ఓటు హక్కు కల్పించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు సుధీర్ అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మొయినాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని తోలుకట్టా, కేతిరెడ్డిపల్లి, వెంకటాపూర్, కనకమామిడి పాఠశాలలను మంగళవారం ఆయన సందర్శించి టీచర్లతో టీపీయూఎస్ సంఘం సభ్యత్వాలు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తుకారాం, ప్రధాన కార్యదర్శి వినోద్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, రమేశ్, టీచర్లు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా

కడ్తాల్, అక్టోబర్ 1: మండల కేంద్రంలో బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహం వద్ద ఉదయం 9 గంటలకు జయంతి వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణగుప్తా, యువజన విభాగం మండలాధ్యక్షుడు వీరేంద్రగుప్తా పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 1: వార్డు అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తున్నట్లు మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్ సిద్దెంకి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పెద్దఅంబర్‌పేటలోని 23వ వార్డు పరిధి ప్రగతినగర్‌లో డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రాధాన్యాలకు అనుగుణంగా కాలనీల్లో ప్రగతి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. పనులు నాణ్యతగా చేపట్టాలని, సకాలంలో పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రగతినగర్ కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వాలీబాల్ కిట్ అందజేత

చేవెళ్లటౌన్, అక్టోబర్ 1: మొయినాబాద్ మండల పరిధిలోని బాకారం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వాలీబాల్ కిట్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, మండల పరిషత్ ప్రధానోపాధ్యాయుల సమక్షంలో దాత ఎల్గని వెంకటేశ్‌గౌడ్ విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వివయ్య, శ్రీనివాస్, వసుదా, భాగీరథ్, జబీన్ బేగం, నాయకులు భిక్షపతిగౌడ్, శేఖర్‌గౌడ్, యాదయ్యగౌడ్, శ్రీకాంత్‌గౌడ్ ఉన్నారు.

సైకిళ్ల పంపిణీ

బూర్గులలో విద్యార్థినికి ఉచితంగా సైకిల్‌ను అందజేస్తున్న ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

షాద్‌నగర్/షాద్‌నగర్‌రూరల్: అక్టోబర్ 1: గ్రామీణ ప్రాంత విద్యార్థులను చదువులో ప్రోత్సహించాలనే సంకల్పంతో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసినట్లు సొసైటీ సభ్యుడు కాశిరెడ్డిగూడ శంకర్ తెలిపారు. కార్యక్రమంలో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, గ్రామ మాజీ ఎంపీటీసీ బూర్గుల సుమన, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పూల సాగులో సస్యరక్షణ చర్యలు

జాప్యం చేస్తే అపార నష్టం : పూల విభాగం హెడ్ డా. జి. జ్యోతి

తెగులుసోకి వాడిన బంతి

వ్యవసాయ యూనివర్సిటీ, అక్టోబర్ 1 : పూల సాగులో తగు సస్యరక్షణ చర్యలు వెంటనే చేపట్టాలని, లేకపోతే అపార నష్టం జరిగే అవకా శం ఉందని కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం పూల విభాగం అధిపతి, సీనియ ర్ సైంటిస్టు డా. గాదె జ్యోతి అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలు, ప్రస్తుత ఎండలకు వస్తున్న మార్పులకు అనుగుణంగా ఎక్కువగా బంతి, చామంతిపై చీడపీడలు, తెగుళ్ల బెడద అధికంగా ఉందని, వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా బంతి , చామంతిలో ప్రస్తుతం తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అక్టోబర్ నుంచి దసరా, దీపావళి, తదితర పండుగలు రావడంతో పూలకు అధిక డిమాండ్ ఉంటుందని సూచించారు. ప్రస్తుతం బంతిలో వేర్లు కుళ్లి మొక్కలు చనిపోతున్నాయని ,నివారణకు కాప్టాన్ 1గ్రా. లేదా కార్బెండజిమ్ 2.5 గ్రా. కలిపి పిచికారి చేయాలి. ఆకు మచ్చ తెగులు అధికంగా కనిపిస్తే నివారణకు మాంకోజెబ్ 2గ్రా. లేదా 1గ్రా.హెక్సాకొనజోల్ తగు మోతాదు నీటిలో కలిపి పిచికారి చేయాలి. తేమ ఎక్కువగా ఉన్న చోట మొగ్గ తెగుళ్లు కనిపిస్తే.. నివారణకు డైఫెనకొనజోల్ 5 మి.లీ లేదా , 1 గ్రా. టెబ్యూకొనజోల్ తగు మోతాదు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలకు చామంతిలో ఆకు మచ్చ తెగుళ్లు కనిపిస్తున్నాయి. ఆకు, పూలపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడ్డాయి. నివారణకు కార్బండిజిమ్ 1.5 గ్రా తగు మోతాదు నీటిలో కలిపి పిచికారి చేయాలి. తెగులు సోకిన ఆకులను వెంటనే తొలగించాలని డా. జ్యోతి రైతులకు సూచించారు.

నవరాత్రి ఉత్సవాలకు మండపాలు ముస్తాబు

రేపటి నుంచి దేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం
ముస్తాబైన ఆలయాలు

చేవెళ్లటౌన్, అక్టోబర్ 1: ఈ నెల 3 తేదీ నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చేవెళ్ల మండల కేంద్రంలోని రచ్చ బండ వద్ద దుర్గామాత మండపం ఏర్పాట్లు పూర్తి చేశారు.

షాద్‌నగర్‌టౌన్ : షాద్‌నగర్ పట్టణంలోని అమ్మవారి దేవాలయాలు ప్రత్యేకంగా ముస్తాబయ్యాయి. గురువారం నుంచి ప్రారంభం కానున్న దేవీ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా ఆలయాల్లో ప్రతి రోజూ అమ్మవార్లకు పూజలు నిర్వహించడంతో పాటు కుంకుమార్చన చేయనున్నారు. పట్టణంలోని శ్రీ శివ మారుతిగీతా అయ్యప్ప మందిరం, శ్రీ కన్యకాపరమేశ్వరి, వేంకటేశ్వరస్వామి దేవాలయాల్లో అమ్మవారు రోజుకొక్క అవతారంలో దర్శనమియనున్నారు.

అమ్మవారి అవతారాలు

షాద్‌నగర్ మున్సిపాలిటీలోని దేవాలయాల్లో అమ్మవారు రోజుకొక్క అవతారంలో దర్శనమియనున్నారు. పట్టణంలోని శివమారుతి గీతా అయ్యప్ప మందిరంలో బాలాత్రిపుర సుందరిదేవి, గాయత్రీదేవి, అన్నపూర్ణాదేవి, శాకాంబరీదేవి, లలితా త్రిపుర సుందరిదేవి, మహాలక్ష్మీదేవి, సరస్వతీదేవి, దుర్గాదేవి, మహిషాసురమర్దినిదేవి, రాజారాజేశ్వరిదేవిగా వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బాలత్రిపురాసుందరిదేవి, గాయత్రీదేవి, అన్నపూర్ణాదేవి, లలితాత్రిపురసుందరిదేవి, మహాచండీదేవి, మహాలక్ష్మిదేవి, సర్వసతి దేవి, దుర్గాదేవి, మహిషాసురమర్దినిదేవి, రాజారాజేశ్వరిదేవిగా, కన్యకాపరమేశ్వరి దేవాలయంలో రోజుకొక్క అవతారంలో అమ్మవారు దర్శనమియనున్నారు.

అంబభవానీ ఆలయంలో..

షాద్‌నగర్ రూరల్, అక్టోబర్ 1 : ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట అంబ భవానీ దేవి ఆలయంలో దేవీనవరాత్రులను గురువారం నుంచి ఘనంగా నిర్వహిం చేందుకు ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు అమ్మవారు స్వర్ణకవచకృత అంబ భవానీమాతగా, శుక్రవారం బాలాత్రిపుర సుందరీదేవిగా, శనివారం గాయత్రీదేవిగా, ఆదివారం అన్నపూర్ణాదేవిగా, సోమవా రం లలితాత్రిపుర సుందరీదేవిగా, మంగళవారం మహాలక్ష్మీదేవిగా, బుధవారం సరస్వతీదేవిగా, గురువారం దుర్గాదేవిగా, శుక్రవారం మహిషాసురమర్దినిగా, శనివారం రాజారాజేశ్వరిదేవిగా అమ్మవారు దర్శనమివ్వనున్నారని అర్చకులు భవానీశంకర్, మల్లేశ్ తెలిపారు. నవరాత్రుల్లో నిర్వహించే పూజా, భజన, పల్లకీసేవ, మహామంగళ హారతి వంటి పూజా కార్యక్రమాలలకు భక్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

ఘన సత్కారం

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 1: సమాజంలో గురువులకు ఉన్న స్థానం గొప్పదని అబ్దుల్లాపూర్‌మెట్ మండల ఎంఈవో జగదీశ్వర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధి కుంట్లూరు రాజీవ్ గృహకల్పలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొడిగంటి అలివేలు పదవీ విరమణ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జైభీం ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు వసుంధర, పారిజాత, కాలనీ నందుసింగ్, కృష్ణ, శ్రీధర్‌రెడ్డి, భాస్కర్, బాబు రావు, రసూల్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

మాడ్గుల : మాడ్గుల మండలానికి నూతనంగా తహసీల్దార్‌గా వినయ్‌సాగర్ సోమవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఎమ్మార్వోను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలోని బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గౌని లాలయ్యగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ చిత్తపురం నిరంజన్‌జీ, బీఆర్ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు విజయ్ నాయక్ పాల్గొన్నారు.

క్రీడల్లో పులిమామిడి విద్యార్థులు ప్రతిభ

కందుకూరు, అక్టోబర్ 1: పులిమామిడి ప్రభుత్వ జిల్లా పరిషత్ స్కూల్ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబర్చారు. మహేశ్వరం జోనల్ లెవల్ క్రీడల్లో అండర్–14 బాలికల విభాగంలో ఖోఖోలో ప్రథమ, అండర్–17న్‌లో బాలుర జట్టు వాలీబాల్ క్రీడల్లో ప్రథమ బహుమతిని సాధించారు. కార్యక్రమంలో పీఈటీ స్వామి, హెచ్ఎం రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, బుచ్చయ్య గుప్తా, రామలు, జయంతి, శ్రీవిద్య, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి

మంచాల, అక్టోబర్ 1: మండలం లింగంపల్లి ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న వంద మంది విద్యార్థులకు టై, బెల్టు, గుర్తింపు కార్డులను ఉపాధ్యాయులతో కలిసి దాత అనిరెడ్డి భాస్కర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, అందుకే పాఠశాల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, సురేందర్‌రెడ్డి, రాజేందర్, రాజిరెడ్డి, రాజేందర్, అర్చన, అపర్ణ, బాల్‌రాజ్ గ్రామస్తులు మూర్తి, ఐలేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

ఐదేండ్ల ఎమ్మెస్సీ కెమిస్ట్రీ పరీక్షా తేదీల్లో మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూ నివర్సిటీ పరిధిలోని ఎమ్మెస్సీ కెమిస్ట్రీ ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు పరీక్షా తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు ఆరు, ఎనిమిదో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 17వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని అన్నారు.

ముందస్తుగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు ఆకట్టుకున్న విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు

అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

నేటి నుంచి పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో ఆయా నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. విద్యార్థినులు ఉపాధ్యాయ బృందంతో కలిసి బతుకమ్మ పాటలను ఆలపిస్తూ హుషారుగా ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. అంతకుముందు పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తున్నదని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

- న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ